# ఎరుపెక్కిన తెల్లగులాబీలు

## -వై.రాంబాబు & శాయి

1986 నవంబరు25న మద్రాసులో జరిగిన ఒక సంఘటనకు స్పందన ఈ కథ

రేడియోలో సన్నగా సంగీతం-
అగరువత్తు పొగలా గిరగిరాలు తిరుగుతూ-
గజిబిజిగా అల్లుకుంటూ-
గాలిని కమ్ముకుంటూ-
సుగంధం తీగలా సాగి- విచారసూచకంగా-
విరామం ఎరగనంత వేగంగా.

కాగితాల దొంతర లోంచి తలెత్తి చూశాడు గౌతమ్.

దుఃఖంతో తడిసిన సంగీతం మరీ బరువుగా వినిపిస్తోంది. పెద్దాయన కెవరికో పై లోకంలో సీటొచ్చి వుండాలి.

ఆ ఊహ అతని పెదాలపై నవ్వుల పూలు పూయించింది. మళ్లీ కాగితాల్లోని గీతల్లోకీ, అంకెల్లోకీ దూకబోతూ అతను- "సమీ!" అని పిలిచాడు.

రెండోసారి పిలిచిన పిలుపందింది కాబోలు. సమీర ఆఫీసు రూములోకొచ్చింది.

నలిగిన చీర- అలసిపోయినట్టు ముఖం- ముఖం మీద ఉంగరాలుగా వేలాడుతూ జుత్తు.

'అచ్చం వంటమనిషిలా వున్నావ్!' అన్నాడు గౌతమ్ నవ్వుతూ.

"వంటింట్లో ఆడాళ్లు వంటమనుషుల్లా కాక రంభల్లా తయారైతే వంటకాల రుచి అద్భుతంగా వుంటుంది-" అంది సమీర, బొడ్డున దోపుకున్న చీరచెంగుకు స్వేచ్ఛకు ప్రసాదిస్తూ.

గౌతమ్ నవ్వి- "ఆకాశవాణికీ విచారం ఎందుకో?" అన్నాడు.

"ఆరోగ్య శాఖామంత్రి గారి హృదయం ఆగిపోయిందట-"

"పాపం-"

"ఇవాళ ఎలాగూ శలవు కదాని విక్కీని, ప్రభుని స్కూల్‌కి పంపించలేదు-" అంది సమీర అతనికెదురుగా కూచుంటూ.

"కొత్త సైట్‌లో ఇవాళ పని ప్రారంభించబోతున్నాం"

"అయితే- మీ లంచ్ రెడీ చేస్తాను- స్నానం చేయండి" అంటూ లేచిం దామె, చీర కొంగు మళ్లీ దుదుస్తూ.

"ప్రతి మహిళా ఒక ఝాన్సీ" నవ్వుతూ విసిరాడు గౌతమ్.

'తిండి సరిగా కుదరకపోతే పురుషపుంగవుల ముఖంమీద పేలాలే-' మాటల మధ్య నవ్వులు తిరగమోత వేసి, సమీర వంటింట్లోకి వెళ్ళింది.

గౌతమ్ కిటికీలోంచి చూస్తే- గార్డెన్‌లో విక్రమ్, ప్రభు గులాబీల మధ్య కనిపించారు.

విక్రమ్ ఏదో పాడుతున్నట్టున్నాడు- వినిపించడం లేదు- పెదాలు కదులుతున్నాయి-

ప్రభు చేతులు తిప్పుతూ, కాళ్లు కదుపుతూ నవ్వుతూ, నడుం వంచి ముఖం ఎత్తి- వెనక్కు ముందుకూ ఊగుతూ, భరతనాట్యం తెలిసిన వాడిలా.

గౌతమ్ నవ్వుకున్నాడు.

ఆరేళ్ల విక్రమ్ పెద్ద ఆరిందాలా మాట్లాడడం ఒక్కోసారి గౌతమ్‌కు ఎంతో ఆశ్చర్యం అనిపిస్తుంది.

తను ఆ వయస్సులో ఎంతో అమాయకంగా సిగ్గుతో తలవాల్చుకుని ఎదుటివారి వంక వేళ్లెత్తి చూడలేక- అచ్చం ఆడపిల్లలా-

చిన్నతనాన్ని తలపోసుకుంటూ అతను తలారా స్నానంచేశాడు.

జలకాలాటలకు తగినంతసమయం దొరికితే అంతకన్నా హాయి మరోటి లేదు- ఒంటి మీద పడే నీటి నుంచి ఉష్ణం అంతా కిందికి పాకి, ఏకాంతంలో మునిగిన మనస్సుతో, ఉత్తేజం రేకులు విప్పి- వయస్సు వెనక్కు పారిపోతూ-

నిజంగా స్నానం నిరాడంబరమైన సుఖం.

ఉదారంగు ఉల్లాసం.

విక్రమ్, ప్రభు అప్పటికే డైనింగ్ టేబిల్ ముందు కూచున్నారు.

లేత గులాబీ రంగు స్లాక్- అదే రంగు షైటీలో- అరవిరిసిన పువ్వులా విక్రమ్.

మిలిటరీ యూనిఫాంలో ప్రభు.

"వాళ్లిద్దరూ నా రెండు కళ్లు-" అంటుంది సమీర. ఇద్దరినీ ఒద్దికగా పెంచి, ఒకడిని సర్జన్‌గా- మరొకడిని ఇంజనీర్‌గా- నైతిక విలువలతో నిగనిగలాడే జాతి రత్నాలుగా- ఇద్దరిగురించీ అందరూ చెప్పుకునేలా తీర్చిదిద్దాలని అతని ఆశ.

"మీలో డాక్టరెవరు? ఇంజనీరెవరు?" అని ఓ రోజు గౌతమ్ అడిగితే-

నాలుగేళ్ల ప్రభు ఆ ప్రశ్నకి సమాధానం చెప్పేలోగా-

"అయాం డాక్టర్!" అంటూ ప్రకటించాడు విక్రమ్.

గౌతమ్ చప్పుడు చేస్తూ కుర్చీ వెనక్కు లాగి టేబిల్ ముందు కూచోవడంతో- "డాడీ ఈజ్ రెడీ!" అని అరిచాడు విక్రమ్.

గౌతమ్ ముఖంలోకి ఎంతో ఉత్సాహంగా చూస్తూ- "డాడీ! రాత్రి టీవీలో ఆపరేషన్ భలే వుందిగా" అన్నాడు విక్రమ్.

"నే చూళ్లేదు విక్కీ!" అన్నాడు


నీరు, విద్యుత్తు, పిల్లలకు ఆటస్థలం, విద్యాసంస్థ, హాస్పిటల్, మార్కెటింగ్ ప్లేస్ ఇలా ఎన్నో సౌకర్యాలు.
250 గజాలదూరంలో కొలనుకొండ రైల్వే స్టేషనే.... అంటే అది విజయవాడ, తెనాలి రైలు మార్గంలో, విజయవాడ తర్వాత రెండో స్టేషనే సుమండీ....
(త్వరలో విజయవాడ, గుంటూరు, తెనాలి మధ్య సర్క్యులర్ రైలు రాబోతోంది.)
ఈపథకం ద్వారా ఇంకా ఎన్నో సుఖాలూ, లాభాలూ పొందవచ్చు- అనీ చెప్తాను.




గౌతమ్ ప్లేటులో రోటీ ఒకటి వేసుకుంటూ.

“చాలా బావుంది డాడీ!” అంటూ విక్రమ్ గుత్తివంకాయ కూర అన్నంలో కలపడం ప్రారంభించాడు.

“విక్కీకి మెడిసిన్ అంటే మీరే పిచ్చెక్కించారు”- సమీర గౌతమ్ ప్లేటులో కూర వేసింది.

“అభిరుచి పెరిగితే- విక్కీ ఒక గొప్ప సర్జన్ అవుతాడు చూడు-” అని రొట్టె తుంచి కూరతో తిని, “నీ చేతి మహత్మ్యం ఏమిటో గాని- నీ చేత్తో ఏ కూరచేసినా మహాద్భుతంగావుంటుంది ఇదంతా మా అదృష్టం-” అంటూ ప్రశంసలు కురిపించాడు.

సమీరకు తెలుసు- అతని కాంప్లిమెంట్ పూర్తిగా నిజం కాదని- తనని సంతోష పెట్టడం కోసం అతను ఎన్ని అబద్ధాలైనా ఆడతాడని.

ఏనాడు ఎవరినీ నొప్పించని గౌతమ్‌లో ఓపికే కాదు- ఎదుటి మనిషిని అవలీలగా ఆకర్షించే అద్భుత శక్తి కూడా వుంది. అతని విజయాల వెనక అదే రహస్యం.

“మీ పొగడ్తలు చాలు- సాయంకాలం మన ప్రోగ్రాం గుర్తుందా?”

ప్రతి పౌర్ణమి రాత్రి వాళ్లు గోదావరి ఒడ్డుకు వెడతారు. వెన్నెల వెలుగులో గోదావరి బీచిలో మిలమిలలు- ఏమీ తెలీనట్లు మౌనంగా, గంభీరంగా ఒడ్డున కోట్లసంఖ్యలో ఇసుకరేణువులు- రాత్రి కరుగుతుంటే ఆకాశం కింద ఏకాంతపు నిశ్శబ్దం- వాళ్లకిష్టం.

“నీ పేరు పౌర్ణమి అయితే బావుండేది-”

యవ్వనం వాకిట మంచుకడిగిన గులాబీ లాంటి ఆమె ముఖం మీద నవ్వులు ముసిముసిగా, ముచ్చటగా-

“కొత్త సైట్‌లో రాత్రంతా కూచుని- తెల్లారేక కొంపకి చేరతారేమోనని భయం-” అంది అలా నవ్వుతూనే.

“నువ్వు డాక్టర్‌వై యుంటే ఎంత సుతారంగా ఇంజక్షన్ చేసేదానివో-” నాప్‌కిన్‌తో చేయి తుడుచుకుంటూ, అతను లేచాడు.

ఈసారి ఆమె బిగ్గరగా నవ్వేసింది.

“డాక్టర్‌ని నేను- అమ్మకాదు-” విక్రమ్ అభ్యంతరం ప్రకటించాడు.


“అవును- కాబోయే డాక్టర్ గారి అమ్మ-” అంటూ గౌతమ్ సవరణ ప్రతిపాదించాడు.

అప్పుడు సమీర, గౌతమ్ సంయుక్తంగా నవ్వుకున్నారు.

కారిడార్‌లోని లేత నీలిరంగు మారుతి ‘సమీర కన్‌స్ట్రక్షన్స్’కు బయలుదేరింది.

సమీరకు బుచ్చిబాబు నవల అంటే






ఎంత యిష్టమో కొడవటిగంటి రచనలన్నా అంతే యిష్టం. మల్లాది రామకృష్ణశాస్త్రి కథలెంత మక్కువో వెంకట కృష్ణమూర్తి నవలలూ అంతే యింట్రెస్ట్‌తో చదువుతుంది. వీరేశలింగం పంతులునీ, విశ్వనాథ సత్యనారాయణనీ, మధురాంతకం రాజారాంనీ, యండమూరినీ-సమీరకు చదవడం యిష్టం.

ఎందర పందరగా ఉన్న ఆఫీస్ రూంను నీట్‌గా సర్ది, చేతికందిన నవల్లో పూర్తిగా మునిగిపోయింది.

హాల్లో పిల్లలిద్దరూ చేరారు.

విక్రమ్ కళ్ళముందింకా టీవీలో ఆపరేషనే కనిపిస్తోంది.

డాక్టర్ కావడం విక్రమ్‌కెంతో యిష్టం-తండ్రి తనని బెస్ట్ సర్జన్ కావా లన్నాడు. తను ఆపరేషన్ చేశానని తండ్రితో చెబుతాడు. అతను టీవీలో డాక్టర్ అయ్యాడు.

ఎర్రని రక్తం, చాకునిండా రక్తం. విక్రమ్ చేతులనిండా రక్తం. బట్టలు మీద రక్తం. నేలంతా రక్తం. రక్తం మడుగులో ప్రభు పెద్దకేక-కాళ్ళు తన్నుకుంటూ బాధతో విలవిల్లాడుతూ.

"రక్తం బాబోయ్-రక్తం" అని అరిచాడు విక్రమ్.

తల్లి కేకలు వింటుంది. పరుగెత్తుకు వస్తుంది. రక్తం చూస్తుంది. తాను తానేం చేయాలో అర్థం కాలేదు.

ఎటు చూసినా ఆమెకు ఎర్రని రక్తమే కనిపించింది. ఒక పసి మనసు ఆర్తనాదం భయంకర శబ్దంగా, ఆ శబ్దం ఒక రాక్షసాకారంగా-ఎరుపురంగు క్రమంగా నల్లబారుతూ, సెలయేటి జాలు క్రమంగా పెరిగి వడిగా ప్రవహించే నదిగా-ఎత్తునుంచి దూకే జలపాతంగా

ప్రభు కడుపును ఎవరో చీరేశారు. ఎవరో తెలుసుకోవాలని లేదు. మెదడంతా ఉడికి ఉడికి, శబ్దమంతా సుడులు తిరిగి-కళ్ల వెంట ధారాపాతంగా కన్నీళ్లు.

నల్లమేఘాలు కమ్ముకున్న ఆకాశం

## రగులుతున్న వేకువ

వేనెప్పుడు తలెత్తినా
నీ మావు పొద్దు తిరుగుడు పువ్వులా
అలా కిందికి వంగుతుంది
కళ్లు గణితాలై చేతి గడియారంలోకి దిగి
కాలాన్ని పొదుముకతింటున్న జంట
పిమ్మకళ్ళి
కుశల మడుగుతాయ్
వాటిని అదలిస్తూ, గెంతుతూ
వలయాలుగా పరిభ్రమిస్తోన్న
ఎర్రని సీతాకోక చిలుకను పొరదొల్లేక
ఉక్రోషంతో చూస్తాయ్
ముఖం బిర్రబిగుసుకొని పైకి లేస్తుంది

లోడెడ్ గన్‌లా-
మన్...
టూ... ...
త్రీ... ... ...
గన్ పేలుతుంది నాకు తెలుసు —
నన్ను ఎన్నిసార్లు రక్త పుష్పాలమాలను
చేసి
నువ్వు మెళ్లో వేసుకోలేదు!
మరెన్నిసార్లు నీ బయొనెట్లు
ముచ్చటగా మునివేళ్లతో
నన్ను వ్రేరీ వందును చేసి చీల్చలేదు?

నువ్వు బ్లడ్‌కేన్సర్ రోగివి
నా రక్తమే నిన్ను బతికిస్తున్న ఔషధం-
నేను అడుగడుగునా మూర్ఛల్లను
వెక్కుతున్న శిల్పిని
నన్ను నేనే వ్రేటోలు గనిగా తవ్వు
కొంటున్న కార్మికుణ్ణి
నేను సృష్టించి పరచిన ఈ వసంతాన్ని
ఒకే విస్ఫోటనంతో దగ్ధం చేయగల
డైనమైట్‌ని
నా సహనం పిచ్చిగాడి బొచ్చె కాదు!!

— ఎం. కె. సుగమ్‌బాబు

"మనం ఆపరేషన్ ఆట ఆడుకుందాం" అన్నాడు విక్రమ్.

"భలే భలే" అన్నాడు ప్రభు.

ముక్కుకీ మూతికీ ఓ హేంకీ కట్టుకున్నాడు విక్రమ్. వంటింట్లోంచి పదునైన చాకు తెచ్చాడు.

ఆటే కదా అనుకున్నాడు ప్రభు.

నవ్వుతూ నేంమీద పడుకున్నాడు.

టి.వీలో ఆపరేషన్‌లో డాక్టర్ పేషంట్ కడుపు పదునైన కత్తితో కోశాడు.

విక్రమ్ కళ్ళముందింకా అదే దృశ్యం స్పష్టంగా-రంగుల్లో

కూరగాయలు తరిగే చాకు అతని చేతిలో ఉంది. దాంతో కోస్తే ఎంత ప్రమాదమో తన కడుపు నిజంగానే కోస్తాడని ప్రభు అనుకోలేదు.

తప్పు చేశాడు. తప్పు చేయాలనుకోలేదు. మరెలా జరిగిందో! ఇప్పుడేం చేయాలి. పారిపోతే బావుండును! అతని మనస్సు కల్లోల సముద్రం.

ఒక్క పరుగులో గారేజి తలుపులు తెరచుకొని అంబాసిడర్ కారుకింద దాక్కున్నాడు విక్రమ్.

అక్షరాల శక్తి అనంతం.. అందమైన అక్షరాల వెంట పరుగు అదొక గొప్ప అనుభవం. చుట్టూ ప్రపంచం క్రమంగా కరిగి అదృశ్యమైపోతుంది. తాను తప్ప మరెవ్వరూ కనిపించని లోకంలో ఎంతకూ తీరని దాహంతో నడుస్తూ రచయిత అనుభవాలతో తడుస్తూ-

హాల్లో-రక్తం మడుగులో పడి ఉన్న ప్రభు గింగిల్లాడుతూ కనిపిస్తేలమె మనసు కలవర పడింది. ఆమెకు కాలూ చేయీ ఆడలేదు. లో ఉరుములూ, మెరుపుల మాదిరిగా గుండె చప్పుళ్లు-నిలువెల్లా వణికిపోతూ.

చటుక్కున వంగి, ప్రభుని భుజం మీద వేసుకుని-క్షణం ఆలస్యం కాకుండా గారేజి వైపు నడుస్తూ-అంబా సిడర్ డోర్ తెరచి, మత్తులో జారుకు పోయిన ప్రభు శరీరాన్ని మెల్లగా సీట్ మీదికి చేర్చింది. గారేజి నుంచి కారు బయటికి దూకింది. ఆమె మెదడులో కారు చక్రాలు తిరుగుతున్నాయి. ఆమె కళ్లల్లో సుడిగుండాలు. గుండ్రని ఎరుపు. చుట్టూ మంటలు. దూర దూరంగా చిక్కని నలుపు.

రక్తప్రసారం చేయాల్సిన ప్రభు చిన్నిగుండె అప్పటికే ఆగిపోయిందని డా.చైతన్యమూర్తి ఆమెకు చెప్పలేక

1,45,000/- రూ॥ నుండి 3,00,000/- వరకూ గల ధరల్లో దొరకుతాయి - అయితే మొట్ట మొదట మనం 10,000 రూ॥లు చెల్లిస్తూ పథకంలో చేరడంతో మనం దాదాపు ఇల్లు అమర్చుకున్నట్టే. ఇక మిగిలిన మొత్తం అంటారా..... 10 మాసాల్లో వాయిదా పద్ధతుల్లో తీర్చు కోవచ్చు. అన్నట్టు ఇక్కడ మరో విశేషం మీకు చెప్పాలి. అదేమిటంటే.....




పోయాడు. వల్లబడిన శరీరం వంకా, ఆమె వంకా డాక్టర్ చూపులు-ఇబ్బంది గా

సమీరకంతా అర్ధమైంది.

చిన్న కొడుకులో చైతన్యం కను మరుగైందని అనిపించాక, ఆమెకు తన ప్రాణమే పోయిందనిపించింది. ఉద్రి క్తంగా ప్రవహించే గోదావరిలో నీరంతా అణగిపోయి ఊదారంగు ఆకాశం అమా వాస్య చీకట్లో మునిగిపోయి స్వేచ్ఛా విహంగానికి రెండు రెక్కలూ తెగి పోయి

ఆలోచనలు గడ్డు కట్టిన మనస్సు తో రెక్కలు మూసుకున్న కిటికీ వెనక గదంతా చీకటి నిండినట్లు వెలిగే సూర్య బింబం చటుక్కున మాయ మైతే

ఆసుపత్రిలోని యిద్దరు నర్సులూ ఆమెను సముదాయించడానికి ప్రయ త్నించారు.

ప్రభును భుజాన వేసుకుంది సమీర.

డాక్టర్ చైతన్యకేం చేయాలో తెలియలేదు. ఆమెను వారించ లేక పోయాడు.

డయల్ టోన్ అతని చెవిలో గుర గుర లాడింది. కుడిచేయి అలవాటుగా అంకెలు తిప్పింది.

"హలో!—"

టూ వన్ టూవన్ ప్లీజ్"

"మిస్టర్ గౌతమ్ ప్లీజ్-"

"సారీ—ఆయన వికాస్‌నగర్ సైట్‌లో ఉన్నారు "

"మీరు —"

"అయాం సమయ-పర్సనల్ అసి స్టెంట్ టు గౌతమ్- "

"మిస్ సమయ-ప్లీజ్ డైరెక్ట్ మిస్టర్ గౌతమ్ టూహిజ్ రెసిడెన్స్-చాలా అర్జంటు"

పొంగులా ఎగిరే రక్తవర్ణపు ఆత్రంతో లేతనీలం రంగు మారుతి వికాస్ నగర్‌నుంచి పరుగెత్తింది.

నిశ్శబ్దం కార్పెట్‌లా పరుచుకున్న ఇంటి ముంగిట నుంచి అతని చూపులు హాల్లో గడ్డు కట్టిన రక్తం వైపు ఉరికాయి.

గారేజిలో అదేమిటి?

దూసుకొస్తున్న సూర్యకిరణం కిటికీ ఊచమీద పడి-పగిలి ముక్కల్లా చెదిరి-అస్తవ్యస్తంగా ప్రవహించినట్లు అతని మనస్సులో భళ్లుమన్న శబ్దం.

అక్కడ విక్కీ

ఆరేళ్ల వయస్సులో అందమైన ఇంద్రధనస్సులా వెలిగే విక్కీ కదలక మెదలక

అతని మీద నుంచి అంబాసిడర్ కారు చక్రాలు నిర్దాక్షిణ్యంగా నడిస్తే

కారు క్రింద దాక్కున్న భయం నిండిన గుండెల మీదనుంచి కర్కశం గా వెళ్లిపోయిన బరువైన వాహనం

దేశానికి గొప్ప పేరు తెచ్చే సర్జన్ కావాల్సిన విక్కీ కారు క్రింద పడి నలిగి పచ్చడై-ప్రాణం పోగొట్టుకోడం అతని గుండెలో అగ్నిపర్వతం పేల్చింది.

హాల్లో రక్తపు మడుగు

చుక్కలుగా రక్తం గుమ్మం వరకూ గారేజి దారిలో

భుజం మీద చేయిపడితే గౌతమ్ నిర్లిప్తంగా చూశాడు.

లేదు. గౌతమ్ పిచ్చెక్కిన వాడిలా పరుగెత్తుతున్నాడు. ఆమెకోసం ప్రభు కోసం.

"ఒరేయ్— ఇవాళ పౌర్ణమిరా" అని అరిచాడు గౌతమ్.


మండుతున్న ఎండ. మండుతున్న గుండె.

గోదావరికి పోటొచ్చింది. సము ద్రం నుంచి నీరు ఎదురు తిరిగింది. గోదావరి నీటిలో తీయదనం కరిగి, కన్నీటి ఉప్పదనం పెరిగింది.

ఆరోజు గోదావరి పోటు మరీ ఉధృతంగా కనిపించింది.

సమీర కూర్చుని వుంది.

ఆమె ముందు ప్రభు నిర్జీవంగా పడున్నాడు. అతనామె భుజం మీద చేయి వేశాడు.




డా. చైతన్యమూర్తిని చూసి గౌతమ్ ఒక్కసారిగా భోరుమన్నాడు.

"చైతూ" అన్నకేక ఇల్లంతా చుట్టి వచ్చింది. మాటలు తెలీని శోకం, అక్ష రాల కందని ఆవేదన, కుమిలిపోయే గౌతమ్‌ను చైతన్యమూర్తి సముదా యించ లేకపోయాడు.

గౌతమ్ కిటికీలోంచి చూశాడు-గార్డెన్‌లో విక్రమ్, ప్రభు గులాబీల మధ్య పాడుతూ, ఆడుతూ ఉదయం కనిపించాడు.

ఇప్పుడా గులాబీల [illegible] కని పించడం లేదు-[illegible] కళ్ల వెంట ధారాపాతంగా [illegible] కన్నీటి ముందు అలముకుపోయిన చిత్రం తప్ప.

ఇల్లంతా వెదికినా ఆమె కన్పించ

ఆమె తిరిగి చూడలేదు.

చటుక్కున పక్కకు పడి పోయింది.

అతనలా వంగి, రక్తం గడ్డ కట్టుకు పోయినట్లు కుప్పగా కూలిపోతూ విచి త్రమైన శబ్దంతో-ఏడుపూ, ఆత్రుతా, భయం, నిరాశ, భరించలేని రంపపు కోత, ఆశ్చర్యం-అన్నీ కలగలిపిన కేక.

దూరంగా రేడియోలోంచి సన్నగా సంగీతం-అగరువత్తు పొగలా గిరగిరాలు తిరుగుతూ-గజిబిజిగా అల్లుకుంటూ గాలిని కమ్ముకుంటూ-సుగంధం తీగలా సాగి-విచార సూచకంగా-విరామం ఎరగ నంత వేగంగా. అప్పుడు గౌతమి గడ్డ కట్టింది.

●